# రామదాసు చెర

ఆ రోజు ఆలస్యంగా నిద్ర లేచాడు రామదాసు. మనిషి ఆలస్యంగా ని
లేవడానికి కారణం ఒకటే; రాత్రిపూట నిద్ర లేకపోవడం. నిద్ర లే
పోవడానికి కారణాలు మాత్రం రెండు రకాలుగా వుంటాయి. విష
లోలుడికి, బాధాపీడితుడికి రాత్రిపూట నిద్ర వుండదు.

రామదాసు ఎప్పటిలాగే ఆరోజు కూడా ఆలస్యంగానే నిద్ర లేచాడ
కప్పుకున్న చింకి దుప్పటిని పక్కకునెట్టి, బద్ధకంగా ఆవలించి, గ్రహచార
చాలక చేయి జాడించాడు. చేయి తకీమని గోడకు కొట్టుకుంది. బాధతో
విల్లాడిపోయాడతను. 'కావలసిందే; ఇదేమన్నా మంత్రిగారి బసనా? జాగ్రత్త
పడుకుని జాగ్రత్తగా లేవాలని తెలీదూ? ఒంట్లో భయం వుంటే యిలా చెయ
విసురుతావా? నీకు ఈ శాస్తి జరగాల్సిందే;' అంటూ తనని తాను చీవా
వేసుకున్నాడు.

ఆ ఇల్లు అతని పిత్రార్జితం కాదు. అసలు పిత్రార్జితంగానీ, స్వార్జిత
గానీ అతనికి ఏదీ లేదు. అది అద్దె ఇల్లు. అద్దె పాతిక రూపాయ
అందుకే ఆ యింట్లో మరుగుదొడ్డి కూడా లేదు. వీధిలోని సైడు కాల
పగటి పూట పిల్లలకు మరుగులేని దొడ్డిగాను, రాత్రిపూట ఆడవాళ్ళకు మరు
దొడ్డిగాను ఉపయోగపడుతున్నది. చెంబు చేత బట్టుకొని ఊరి బయ
ఏట్లోకి వెళ్ళి రావటం తప్ప గత్యంతరం లేదు రామదాసుకు. సరాసరి ఏటి
వెడుతున్నవాడికి చెంబెందుకని ఎవరైనా అడగొచ్చు. ఏట్లో నీళ్లు ఒ
ఋతువులో వుండొచ్చు. మరో ఋతువులో లేకపోవచ్చు. అన్ని ఋతు
ల్లోను వుండేది ఇసకే.

చెంబు చేతపట్టుకొని వీధిలోకి వచ్చాడు, రామదాసు. తన కొడుకులు
ళ్ళ అశోక్‌కుమార్, మూడేళ్ళ భరత్‌కుమార్ నిక్కర్లు వాళ్ళో పెట్టుకుని
ంవ గట్టున కొలువుదీరి వున్నారు. వీధి కొళాయివద్ద అతని కూతురు
ళ్ళ పద్మశ్రీ నిలుచుని వుంది. అటు వెడుతున్న తండ్రిని చూచి 'చిల్లి
ంత మనది' అంటూ కలువపువ్వులా నవ్వింది. రామదాసు ఆగాడు.
ాయిలో నీళ్లు రావటం ఇంకా ఆరంభం కాలేదు. డబ్బాలు, ముంతలు,
క్కెనలు, చేటలు, చీపుర్లు, కంచాలు-అన్నీ పాతవే పనికిరానివే—అక్కడి
్యలో వున్నాయి.

రామదాసుకు నవ్వు రాలేదు. అతను ఆలోచిస్తూ ముందుకు సాగాడు.
ందరికేమో నీరు సరాసరి వాళ్ళ ఇళ్ళల్లోకే వెళుతుంది. చాలామందికి వీధి
ా వచ్చి ఆగిపోతుంది. స్వయంవర మండపం యుద్ధరంగంగా మారడంలో
్చర్యం లేదు. యాదవకులంలో ముసలం పుట్టినట్లు—వీధుల్లో నీళ్ళ కొళా
లు పుట్టాయి. మానవ నాగరికత రాజ్యాలకోసం పోట్లాడుకోవడంతో
రంభమై గాలికోసం, నీటికోసం పోట్లాడుకునేదాకా వచ్చింది.

రామదాసు నడుస్తూ నడుస్తూ సూర్యుడివైపు చూశాడు. టైం తెలుసు
టంకోసం గడియారాన్ని ఆశ్రయించే అలవాటు అతనికి లేదు. ఆకాశం
ి డయల్‌లో ముల్లులా తిరుగుతూ సూర్యభగవానుడున్నాడు.

'ఎనిమిదికి అయిదు నిమిషాలు అటో ఇటో!' అంటూ చురుక్కున
వ్వాడు సూర్యుడు.

రామదాసు ఇంటికి తిరిగివచ్చేసరికి కొళాయివద్ద దొమ్మీ జరుగు
న్నది. గంగాభవాని శివుడి నెత్తిన దూకి, భగీరథుడి వెంట పరుగులు తీసి
ుటి వడీ, నవ్వడీ—అక్కడ రాజ్యం చేస్తున్నాయి.

ఇంటి గడపలో కాలుపెట్టిన రామదాసుకు పెళ్లాం గొంతు వినిపించింది:
వీధిలో మనం బతకలేము, మరో ఇల్లు చూడమని నెత్తిన నోరు
ుకుని మొత్తుకుంటున్నానా? నా మొరాలకించే నాథుడుంటేనా? రాకుండి

తగులుకొంటినమ్మా ఈ రోత మొగుణ్ణి! .... ఏడుస్తావెందుకే ఏ(బా
ఏ నూతిలోనో పడి చావక ?....'

పద్మశ్రీ గోడవారగా నిలబడి కళ్లు నలుముకుంటూ ఏడుస్తోంది.

సావిత్రికి ఎప్పుడు ఎవరిమీద కోపం వచ్చినా మొగుణ్ణి, పిల్లల్ని
పోసుకుంటుంది.

'ఏమిటీ తుపాను ?' అన్నాడు రామదాసు.

నీళ్ళ కొళాయివద్ద పంచాయతీ మెంబరు పులిగోళ్ల ప్రతాపయ్య
పత్ని కనకదుర్గ పద్మశ్రీ మూతిమీద పొడిచి, బురదలోకి నెట్టిందట! పద్మ
పాలబుగ్గ వాచిపోయింది. దాని పరికిణీ బురదగొట్టుకుపోయింది. 'నా
బాగుల కూతుర్ని ఉత్త పుణ్యానికే ఏల పొడిచావే కనకదుర్గా ?' అని అడి
సావిత్రి. 'నా మొగుడు నాకోసం కట్టించిన కొళాయి దగ్గర నాకే అ
పెడతారా, జిడ్డు ముండల్లారా! పొడుస్తానే! దిక్కులేని కోర్టులో
వేసుకో పోవే!' అంటూ సవాలు విసిరింది ఆ కలిగిన తల్లి.

కాలు విరిగిన ధర్మగోవులాంటి మూడు కాళ్ల స్టూలును గోడకా
కూర్చుని కూతుర్ని దగ్గరకు పిలిచాడు రామదాసు. ఆమెను అక్కున చే
కుని చెంప నిమిరాడు. దోరమాగిన తియ్యమామిడి పండులా ఆమె చె
ఎఱ్ఱబారింది. 'నా తల్లి—నా కూతురు—నా ఇందిరా గాంధీ బుగ్గ
కమిలిపోయిందో!' అంటూ వాపోయింది మనసు. అతనికి కోపం వచ్చి
కనకదుర్గ బుగ్గమీద గాటుపెట్టి, ఆ నెత్తురుతో కూతురి బుగ్గమీద పట్టు వే
లనిపించింది .... తరువాత పర్యవసానం ఎలా వుంటుంది? పులి
ప్రతాపయ్య పంజా విప్పడూ? ఊళ్ళోని ప్రతాపులూ. కనకదుర్గలూ తన
నిప్పులు కురిపించరూ ?

గొర్రెకు కోపమొస్తే కసాయివాడికేమన్నా భయమా?....తన కోప
కరకరా నమిలి మింగేశాడు రామదాసు. కూతురి నుదురు ముద్దు
కున్నాడు....నా మురిపాల కూతురా! నా అందాల రోజా! ఏడవక
ఏడవకు! ఏడిస్తే నీ కళ్లు పీలాలుగారు! కష్టాలు కలకాలం కాపురం

వమ్మా! నువ్వు సుఖపడతావు తల్లీ! నీకెందుకు దిగులు? పిచ్చిప
నువ్వు రాజకుమారివే! ఏ మునివెధవ నిన్ను శపించాడో, నా కడుపున బ
నీకు పదారేళ్లు నిండనీ, నీ పాలిటి శాపం తీరిపోతుంది. నీ చక్క
మురిసిపోయి ఏ రాకుమారుడో నీ కొంగుబట్టుకు తిరుగుతాడు.
పొగిడేంత వైభవంగా నిన్ను పెళ్లాడతాడు. ఆ తరవాత నీ ము
పొదవటానికి ఏ కనకదుర్గకూ గుండెలుండవు. కర్మచాలక అలా
చిందిపో, నీ మొగుడూరుకోడు. కత్తి ఝళిపించి దాని కావరం అణిచే
అంతవరకూ ఓర్చుకో తల్లీ! ఆ పని నేను చేయలేను. నేను
దద్దమ్మనని నీకు తెలియదమ్మా! మీ అమ్మకు బాగా తెలుసు!....

పెద్దవాడు, చిన్నవాడు పోట్లాడుకుంటున్నారు. వాళ్ళిద్దరి నిక
బొత్తాములు లేవు. చిన్నవాడు తన పిన్ను పోగొట్టుకుని పెద్దవాడి
కోసం పేచీ పెడుతున్నాడు. ఇద్దరి వీపులమీద దరువు వేసింది
కాందిశీకుల మాదిరిగా పరుగెత్తుకొచ్చి రామదాసుమీద పడ్డారు వాళ్లు.

'ఒరే భరత్! నువ్వు చిన్నవాడివి! నిక్కరు తొడుక్కోక
ముచ్చటగా వుంటావ్! పిన్ను అన్నకిచ్చేసెయ్యమ్మా!' అన్నాడు రావ

'ఊహూఁ!' అన్నాడు వాడు.

సూదీ దారం తెమ్మని పెద్దవాడి నిక్కరు ఊడిపడకుండా
రామదాసు. 'తప్పని సరైనప్పుడే తెంపేయ్!' అని ఓ సలహా
ఇచ్చాడు.

పిన్ను నేలమీద పారేసి, కళ్లముందు పడుతున్న పుట్టు వెం
పైకి నెట్టుకుంటూ 'నాక్కూడా అలా కుట్టు' అన్నాడు చిన్నవాడు.
వంగి ఆ పిన్ను తీసుకుంది. మేకపోతు గడ్డంలా వేలాడుతున్న తన జా
అదుపులో పెట్టి, తృప్తిగా నవ్వుకుంది.

ధర్మగోవు మీదినుంచి లేచాడు రామదాసు.

ఇవాళ సావిత్రి ధోరణి అతనికేమీ నచ్చలేదు. తనపట్ల
అసంతృప్తి ఆకాశానికి పెరిగిపోయిందనడానికి ఇక వేరే సాక్ష్యమే

ర్లేదు. అయినా తనలాంటి అప్రయోజకుడి పెళ్ళానికి ఇంత తలబిరుసు వు
కూడదు. ప్రపంచంలో తనకు లోకువైన ఒకే ఒక వ్యక్తి తన పెళ్ళా
తాను వూరుకోరాదు. ప్రతీకారం తీర్చుకోవాలి.

పళ్ళపొడికోసం గూట్లో చెయ్యి పెట్టాడతను. పళ్లు రాలిపోయి
బోసినోరులా గూడు ఖాళీగా వుంది.

'పళ్లపొడి లేదూ?' అన్నాడు.

'ఒసే పద్మా! ముగ్గుపిండి కాస్త పట్టుకెళ్ళి ఇవ్వు!' అంది సావి

దంతధావనానికి ఇరవై పైసల నంజన్‌గూడు పళ్ళపొడి పొ
కొనుక్కురావడం రివాజు. అది లేకపోతే వీధిలో అమ్మే చవకరకం పొ
లైనా కొంటూనే వున్నారు. ఇవాళ అది కూడా లేదు.

'ఇందా నాన్నా, ముగ్గుపిండి?'

ముగ్గుపిండి!....అతని ఒళ్లు గగుర్పొడిచింది. ఇవేమన్నా దంతా
కడిపరాళ్ళా?

'ఒద్దమ్మా! బొగ్గుముక్క ఒకటి తెచ్చిపెట్టు!'

బొగ్గుముక్కను కచాపచా నములుతూ పెళ్ళాంమీద బాణం ప్ర
గించాడు: 'పెళ్ళికి ముందురోజులన్నీ టూత్ బ్రష్‌లు, టూత్ పేస్టులతో
గడిచిపోయాయి. ఏ ముహూర్తంలో ఆ ముడి వేశానోగానీ, బతుకు బొ
ముక్కతో తెల్లారింది....'

అప్రమత్తుడైన సిపాయిలాంటి సావిత్రి ఎదురు కాల్పులు సాగి
టానికి సిద్ధంగానే వుంది: 'తా దూర సందులేదు, మెడకొక డోలట! నే
జేసుకోమన్నానా పెళ్ళి? నువ్వయినా పెళ్ళి కాకముందు చూశావు టూ
బ్రష్‌లూ, టూత్ పేస్టులూ!....నేను పెళ్ళికి ముందూ వాడలేదు, పెళ్లయి
తరవాతా వాడలేదు. పెళ్ళి చేసుకొని నేను మాత్రం ఏం బావుకున్నానని?'

పరమేశ్వరా! సహనానికి మారుపేరైన ఆడది సవాళ్లకు దిగింది.

సావిత్రి మొగుణ్ణి ఎప్పుడూ ఏకవచనంతోనే సంబోధిస్తుంది. కొ
పెళ్ళికూతురుగా వున్న తొలి మూన్నాళ్ళూ మాత్రం మర్యాదగా 'మీరు'

పిలిచింది. మూడోనాటి రాత్రి రామదాసు మోజుకొద్దీ పెళ్లాన్ని వెంట
సినిమాకు వెళ్ళి రిజర్వుడు సీట్లో కూర్చున్నాడు. కొంతసేపటికి వా
సతీసమేతంగా వచ్చి పక్క సీట్లో కూర్చున్నాడు. 'గుడీవినింగ్'
లేచి నుంచున్నాడు రామదాసు. ప్రతినమస్కారం చేసి బింకంగ
పోయాడు బాస్. రామదాసు కూర్చోలేదు. బాస్ కూర్చోమనలేదు.
మొగుణ్ణి కూర్చోమని సైగ చేసింది. చొక్కాపట్టి లాగింది.
గిల్లింది. లాభంలేక ఇంటర్వెల్‌లో ఇంటికి వెడదామంటూ పైకి
ఇంటికి వెళ్ళిన తరవాత బావురుమంది.

'ఏం చెయ్యమంటావు, సావిత్రీ? బాస్ ఒక్కడే అయితే
లేదు. వెంట అమ్మగారున్నారుగా? అమ్మగారికి కోపం వస్తే అ
మనిషి కాదనుకో! నన్నర్థం చేసుకోవూ? ప్లీజ్!' అంటూ బుజ్జ
రామదాసు.

'అర్థం చేసుకోలేనంత తారకమంత్రం ఇందులో ఏముం
పెళ్ళాం పరువు కాపాడలేని ఈ దిక్కుమాలిన ఉద్యోగం చెయ్య
ఇల్లిల్లూ తిరిగి తిరిపెమెత్తుకోవటం నయం!' అంది సావిత్రి.
నుంచీ అతన్ని 'మీరు' అనటం మానేసిందామె.

స్నానానికి నీళ్ళు చాలవు. ముఖం కడుక్కోగలిగితే అదే
భాగ్యం.

'పాపా! సబ్బుబిళ్ళ ఎక్కడమ్మా?'

'ఇంకా ఎక్కడుంది సబ్బు?' అంది సావిత్రి.

'బొత్తిగా లేదా?'

'ఆ పిట్టగోడమీద ఎక్కడో అరిగిపోయిన గుడ్డలసోపు వు

గోరంత గుడ్డలసోపు కనిపిస్తే, దానితో తన జిడ్డు ముఖ
కున్నాడు రామదాసు. ముఖం భగభగలాడింది.

'ఎప్పుడు పుస్తె కట్టానో, అప్పుడే పోయింది నా సింథాల్
అన్నాడు.

ప్రతిధ్వనికంటే చురుగ్గా సమాధానం చెప్పింది సావిత్రి. 'పుట్టింటి గడప ఎప్పుడుదాటానో, అప్పుడే పోయింది నా మైసూర్ సాండల్ సబ్బు!

రామదాసు నిజంగా సిగ్గుపడ్డాడు. ఈ సాధింపులు ఇక చాలు మొగుడూ పెళ్ళాలకు కూడా మోటు పరసం మంచిది కాదు....ముఖప్రక్షాళనం పూర్తిచేసి, అతను దండెం మీది పాత చీరతో ముఖం తుడుచుకున్నాడు.

ఆ రోజు సెలవు. సెలవు దినాలన్నీ రామదాసు పాలిట దుర్దినాలు, అందుచేత అవంటే అతనికి ఇష్టం లేదు. సెలవు రోజున ఆకలి ఎక్కువ. ఆలి పోరు ఎక్కువ. పిల్లల మీద చిరాకు ఎక్కువ. మనుషులు దూరంగా వున్నపుడే మనసులు దగ్గరగా వుంటాయి.

పద్మ అతనికి కాఫీ తెచ్చి యిచ్చింది. అతను రెండు మూడు గుక్కలు తాగి, 'నా ముఖంలా వుంది....' అన్నాడు.

'వున్న కాఫీపొడి దులిపాను. నా ముఖంలా వుండటమంటే ఎందు కుంటుంది?' అంది సావిత్రి.

'అదా సంగతి?....' అని, కాఫీ త్రాగటం పూర్తి చేశాడతను.

దోసెడు అమృతం దక్కించుకోగలిగిన రాహు కేతువుల్లా—కాఫీ గ్లాసులు చేతబట్టుకుని సంబరపడిపోతున్నారు పిల్లలు.

....దౌర్భాగ్యపు వెధవలు! ఈ వయస్సులో వీళ్ల శ్రేష్ఠమైన ఆవు పాలు తాగాలి. పాలు సంపూర్ణాహారము! మనిషి శరీరాన్ని, మేధస్సును పెంచే అమోఘమైన పదార్థాలన్నీ అందులో వున్నాయి. ఐదారేండ్ల లోపున తగినంత పాలకు నోచుకోని పిల్లవాడు బౌద్ధికంగాను, శారీరకంగాను పరిణతి చెందలేడన్న విడ్డూరాన్ని ఏదో వ్యాసంలో చదివాడు రామదాసు. భరత ఖండమ్ము చక్కని పాడియావు. రామదాసు పిల్లలకు మాత్రం పాలులేవు.

చాప వేసుకుని మత్తుగా పడుకున్నాడతను.

....ఆ రోజు ఊళ్ళో ఏదో వుత్సవం జరగబోతున్నది. సాయంకాలం తర్వాత పెద్ద వీధులన్నీ విద్యుద్దీపాలతో వెలిగిపోతూ ఇంద్రుడి దర్బారులా వుంటాయి. వింతలు, వేడుకలు చూడటానికి రెండు కళ్ళు చాలవు.

తిరణాలంటే ఆడవాళ్ళకు తగని వ్యామోహం. సావిత్రి కూడా
దే కదా! సాయంకాలం తిరణాలకు బయలుదేరాలంటుందా?....అనదు.
ణాలకు కాదు గదా, పక్కింట్లో పెళ్ళికి కూడా వెళ్ళదు. పెళ్ళాం అంత
గం రామదాసుకు బాగా తెలుసు. కన్న కలలన్నీ పగటి కలలని తెలుసు
విపిగిపోయిన సావిత్రి నలిగిన చీరతో, మాసిన రవికతో ముస్తాబై
ుగు గోడల బయట కనిపించటానికి సాహసించదు. తన చెవులకున్నవి
హ రోల్డ్‌గోల్డు కమ్మలని సాటి ఆడవాళ్ళకు తెలిసిపోవడం ఆమెకు ఇష్టం
ు.

రామదాసు తల్లి మెడలో పగడాల దండ ఒకటి వుంది. అగ్గిపుల్లంత
జులో వెండి గుబిలి గరిటె ఒకటి ఆ దండకు వేలాడుతూ వుంటుంది.
గుబిలి గరిటె మినహా మరో విలువైన లోహం ముక్క ఆ యింట్లో
ించినా దొరకదు.

రెండు గంటలసేపు మాగన్నుగా నిద్రపోయి లేచాడు రామదాసు.
్కింటి వెంకమ్మ వాకిట్లో తచ్చాడుతూ కనిపించింది.

'ఏం వెంకమ్మా?' అంది సావిత్రి.

'మీ ఇంటాయన వున్నట్టున్నారే!.... ఏంకూర జేశావు సావిత్రమ్మా!'

'ఇరం పరం లేని మొగుడు ఇంట్లో వున్నాడు, చవిసారం లేనికూర
ినిండా వుంది' అంటూ గొణిగింది సావిత్రి.

వెంకమ్మకు బ్రహ్మచెవుడు, 'ఏదో ఒకటి....' అంటూ గిన్నె అందిం
దామె.

కూర పుచ్చుకుని వెంకమ్మ వెళ్ళిపోయిన తరువాత రామదాసు భోజ
ికి కూర్చున్నాడు. సావిత్రి అన్నం పెట్టింది, కూర వేసింది.

'నేను తినను....' అన్నాడు రామదాసు.

'ఎందుకూ?'

'నువ్వన్న మాట ఏమన్నా బాగుందా?'

'ఉన్నమాటంటే ఉలుకెందుకూ? అయినా ఆ వెంకమ్మకేం వినపడి చస్తుందని?....' అంటూ నవ్వింది సావిత్రి.

'నిన్ను కొట్టలేనంత మంచివాణ్ణనేగా నేనంటే నీకింత అలుసు?'

'ఆ మంచితనమేగదా నాబోడి బతుకులో పిసరంత భాగ్యం?.... ముందు అన్నం తిను. ఇదిగో చారు. పెరుగులేదు. పిల్లలకు సరిపోయింది.'

మొదటి ముద్ద నోట బెట్టుకున్నాడు రామదాసు. అన్నం మింగుడు పడకుండా అడ్డం వేసింది సావిత్రి. 'రాత్రికి బియ్యం లేవు.'

రాత్రికి బియ్యం లేవు—అంటూ అతనిలో వెయ్యి అంతరాత్మలు ఘోషించాయి. యాంత్రికంగా భోజనం చేసి లేచాడు. మనశ్శాంతి మాయమైన స్థితిలోనే మరో రెండు గంటలు గడిపాడు.

ఎండ యింకా చల్లబడలేదు. ఎదురింటి పిల్ల ఇంట్లోకి వచ్చింది. 'అక్కా! మేం సినిమాకు వెడుతున్నాం. నువ్వు కూడా వస్తావేమో అడిగి రమ్మంది మా అమ్మ.'

'వెడతావా సావిత్రీ?' అన్నాడు రామదాసు.

'చూచిన సినిమానేగా! మీరు వెళ్ళిరండి సుశీలా!' అంది సావిత్రి.

ఆ అమ్మాయి వెళ్ళిపోయిన తరువాత అతను పెళ్ళాన్ని అడిగాడు. 'ఈ సినిమా ఎప్పుడు చూశావు నువ్వు?'

'నా ముఖం! నేనెప్పుడు చూశాను? ఆ అర్ధరూపాయి వుంటే ఏ కూరకో నారకో అవుతుంది. ఇలా ఇవ్వు!'

'ఏమిటి?'

'ఆ డబ్బులు?'

'నా దగ్గరెక్కడుంది?'

'డబ్బిచ్చి సాగనంపేవాడిలా, వెడతావా సావిత్రీ అన్నావు గదా?'

రామదాసు సమాధానం చెప్పలేదు.

'అన్నం లేకుంటే చచ్చిపోముగానీ, డంబం లేకుంటే బతకలేము గదా!' అంది సావిత్రి.

ఉతికిన బట్టలు తీసి, ఇస్త్రీ మడతలు విప్పాడు అతను. స్లాకు ...జం మీద కాస్తా చిరిగిపోయి వుంది. సూది తీసుకుని చిరిగిన చోట్ల జాగ్రత్తగా కుట్టుకుని బట్టలు తొడుక్కున్నాడు. సావిత్రి చూడకుండా సంచీతీసి ...ంట్లాం జేబులో దోపుకున్నాడు. ఆమె చూస్తే, అగ్నిసాక్షిగా పెండ్లాడిన ...న మొగుడు బియ్యం తెస్తాడని కొండంత ఆశ పెట్టుకుంటుంది. బియ్యం ...కుండా వుత్త చేతులతో తిరిగివస్తే ఆ ఆశ వమ్ము అయిపోతుంది. ఆమె ...శ నిరాశ కావడం అతనికి యిష్టం లేదు.

రామదాసు తల్లి ముసలిది. కనుక ఆమెకు నోట్లో పళ్ళు లేవు. పళ్ళు ...వుకదా, తాంబూలం వేసుకోవటం మానెయ్యవచ్చుగదా! ఆమె ఇంకా బ్రతి...న్నదంటే—ప్రపంచంలో వక్కలూ ఆకులూ వుండటమే అందుకు కారణం. తన బోసినోటికి వక్కలాకులు నలగవు. వాటిని దంచుకోటానికి పనికొచ్చే చిన్న ఇనప రోలు, రోకలి—ఆమెకు మొగుడిచ్చిపోయిన ఆస్తి.

...కొడుకు వీధిలోకి వెడుతున్నాడని గ్రహించి, మూలపడుకుని మూలుగుతున్న ముసల్ది నోరు విప్పింది. 'ఉదయం నుంచీ పిచ్చెత్తినట్లుంది. ...ణా ఆకువక్కా పట్టుకురారా!'

రామదాసు వీధివెంట పడ్డాడు.

బియ్యం కావాలి. బ్రతకటానికి అత్యవసరమైన వస్తువు. అది లేకపోతే—తన కాముకత్వం కారణంగా ఈ పాపపు నేలమీదికి వూడిపడ్డ తన పిల్లలు ముగ్గురూ పస్తు పడుకోవలసి వస్తుంది.

తనను పది నెలలు మోసి కని పెంచి ఇంతవాణ్ణి జేసిన తన తల్లి—తన దారిద్ర్యానికంతా మూలకారణమైన ముసలి ముండ—అణా వక్కలాకులు కావాలంది. అణా వక్కలాకులతో తన తల్లి ఋణం తీరిపోతుంది. ఓసి ముసిల్దానా! నీ కిప్పుడు అణా ఎక్కడ దొరుకుతుంది? నీ కొడుక్కు జీతం రావటానికింకా ఏడు రోజు లున్నాయని తెలీదూ?

రామదాసు కిరాణా కొట్లోకి వెళ్లాడు. అక్కడ తనకు కాతా వున్నా, సరుకు దొరుకుతుందన్న ధైర్యం మాత్రం లేదు. ప్రతి నెలా సావిత్రి వేసి

ఇచ్చే పట్టీ మేరకు పూర్తిగా సరుకులివ్వడు సెట్టి. ముప్పైశేర్ల బియ్యానికి ఇరవై శేర్లు చాలంటాడు. నూనె రెండు వీశలా, ఒక వీశ సరిపోదూ అంటాడు. మినప్పప్పెందుకూ అంటాడు. పొదుపుగా బ్రతకటం నేర్చుకోవా లంటాడు. మళ్ళీ జీతం వచ్చి బాకీ చెల్లించేంతవరకు సోలెడు బియ్యమైనా సరే ఇవ్వనంటాడు. వస్తువులకు ధరలు కట్టినట్లే, తన బ్రతుక్కి కూడా విలువ కట్టేశాడు సెట్టి.

జేబులో సంచీ జేబులోనే వుంది. రామదాసు తల వేలాదేసుకుని కొట్టు దిగాడు....పచ్చని కోక కట్టుకున్న తెనుగు తల్లి ఒడిలో శేరు బియ్యం లేవా?

పొడవాటి రోడ్డు. రామదాసు ఆయుర్దాయం ఎంత పొడవో అంత పొడవు రోడ్డు. తాయిలం తింటూ వెక్కిరించే గడుగ్గాయిల్లా—రోడ్డు పొడుగునా దుకాణాలు! దుకాణాలు! దుకాణాలు! బియ్యం, పప్పు, వుప్పు, మిరపకాయలు, చింతపండు. మూటలు! మూటలు! రాసులు! రాసులు! రాత్రికి తన బిడ్డలకు మెతుకు లేదు. అంగడిలో అన్నీ వున్నాయి. అల్లుడి నోట్లో శని! తాను సావిత్రి మొగుడు! వాళ్ళ నాన్నకు అల్లుడు!

రాఫిల్ టిక్కెట్లు అమ్మే కుర్రాడు వెంటబడ్డాడు. టిక్కెట్టు—రూపాయి! రూపాయి పెట్టుబడితో లక్ష రూపాయల రాబడి! —ప్రతి భారతీయుడి లక్ష్యం! రూపాయికి తక్షణం అర్ధశేరు బియ్యం వస్తుంది. అదే రూపాయికి రేపు లక్ష రూపాయలు వచ్చినా రావచ్చు! ప్రస్తుతం రూపాయి లేదు. ఉంటే బియ్యం కొనుక్కోవచ్చు.

మెయిన్‌రోడ్డు జనసమూహంతో నిండిపోతోంది. వస్తున్న బస్సులో పోతున్న బస్సులో గాలి చొరడం లేదు. కండక్టరు మాత్రం చార్జీలు వసూలు చేసుకోగలుగుతున్నాడు. హోటళ్ళలో తింటున్నవాళ్లు తింటూ వుంటే, అంతకు రెట్టింపు మంది సీట్ల కోసం వేచి వున్నారు. హోటలు యజమాని చేతులు చిత్రమైన వేగంతో భరత నాట్యం అభినయిస్తున్నాయి. ఫైనాన్సు కార్పొరేషన్‌ల కుర్రవాళ్ళు వసూళ్ళ కోసం కొట్టు కొట్టుకూ తిరుగుతున్నారు. రోడ్ల

కూడలిలో పిన్‌బోర్డు దేరాలో కరెన్సీ నోటు పది మందికీ కొంగు పరుస్తున్నది. సినిమా హాలు ముందర జనం క్యూలో నిలబడే వోపిక లేక టిక్కెట్లకోసం కుమ్ములాడుకుంటుంటే, హాలు యజమాని 'శాంతి శాంతి' అంటున్నాడు.

డబ్బు! డబ్బు! కప్పలన్నీ కలిపి బెక బెక లాడినట్లు, మనుషులందరూ మూక వుమ్మడిగా 'డబ్బు డబ్బు' అంటున్నారు. మనిషిలో మానవత్వం లేదు. వివేకం లేదు. కారుణ్యం లేదు. మైత్రీభావం లేదు. మనిషి తొడుగులో ధన పిశాచి పరకాయ ప్రవేశం చేసింది. మనిషికి డబ్బు కావాలి! రామదాసు పెళ్లాం పిల్లలు తిన్నారో లేదో ఎవరి క్కావాలి?

ఊరి బయట గుట్టవార గుండు మీద కూర్చుని, ఊళ్లో వెలిగిన విద్యుద్దీపాలను చూస్తూ చాలాసేపు గడిపాడు రామదాసు. కాళ్ళీడ్చుకుంటూ మళ్ళీ ఊళ్లోకి నడిచాడు. ఇంటికి వెళ్ళటానికి మనస్కరించలేదు. తిరణాల సందడితో, సంబరాలతో మెయిన్‌రోడ్డు కిటకిటలాడుతున్నది. రాజుగారి వుంపుడుగత్తెను చూచి నిట్టూర్చే బికారివాడిలా ఖాళీ జేబులతో, ఖాళీ సంచితో రోడ్డంతా తిరిగాడు రామదాసు.

పక్షి వాహనా రూఢుడై స్వామి వేం చేస్తున్నాడు. బోయీలు పల్లకి మోస్తున్నారు. వందిజనులు కీర్తిస్తున్నారు. దివిటీల వాళ్ళు! వింజామరముల వాళ్ళు! గాయకులు! నర్తకులు! స్వామివారి వైభవాన్ని చూడటానికి రెండు కళ్ళూ చాలవు.

స్వామికి ప్రతినిత్యం జరిగే పూజా విధుబు వింటే, పాతప్రభువుల వారసులకైనా పళ్ళు పుల్లనై పోవాల్సిందే! స్వామిని నిద్ర లేపటానికి వేకువనే మేలుకొలుపులు పాడాలి. వారిని పన్నీటితో జలకమాడించి, పట్టు పీతాంబరములు కట్టబెట్టించి, మణిమయభూషణములు తొడగాలి. సహస్ర నామార్చన చెయ్యాలి. తరవాత స్వామి నైవేద్యం స్వీకరిస్తాడు. నేయి, ద్రాక్ష, జీడిపప్పు, బాదంపప్పు, ఏలకులు, చీనీ చక్కెర మొదలైన పదార్థాలను కలగలిపి ప్రత్యేకంగా తయారుచేసే నైవేద్యం అది. స్వామికి పచ్చకర్పూరపు

విడెమే కావాలి. వారి దర్శనార్థం రోజూ వేలకొద్ది ఆశ్రితులు ఆయన వాకిట పడిగాపులుంటారు. అలా ఆయన కోసం వెళ్ళినవారు వుత్త చేతులతో వెళ్ళరు. ఆయన పాద పద్మాల మీద ఘనమైన కానుకలుంచి వస్తారు.

స్వామివారి వినోదాలు యింకా చాలానే వున్నాయి. ఆయన తన దేవేరులతో విహరిస్తాడు. తూగుటూయల లెక్క వూగుతాడు. రోజుకొక వాహనం అధిరోహించి సేవలందుకుంటాడు. నిద్ర రాకపోతే, జోల పాడమంటాడు.

ఇలా జనం మధ్యకు రావటం మాత్రం ఏ ఏడాదికోగానీ జరగదు. అలా వచ్చిన స్వామిని చూడటం కోసం నేల నాలుగు చెరగులనుండీ జనం వస్తారు. స్వామికి పూలదండలు వేస్తారు. కర్పూర హారతి పడతారు. కొబ్బరికాయ కొడతారు. చేతులు జోడించి 'నువ్వే రక్షించాలి తండ్రీ!' అంటారు. స్వామి నేలమీద కాలు పెట్టకనే, నేలమీది జనాన్ని నవ్వుతూ పలకరించి పోతాడు.

రోడ్డు పొడుగునా జనం పూలు, పళ్లు, కొబ్బరికాయలు పట్టుకుని నుంచున్నారు. అందరి పూజలూ చిరునవ్వుతో అందుకుంటూ మెల్లగా సాగి వస్తున్నాడు స్వామి.

రోడ్డువార మూడు కార్లు ఆగివున్నాయి. మూడు కార్ల వద్ద ముగ్గురు పెద్దమనుషులు నిలబడి వున్నారు. ఒకాయన పేరు పరశురాములు. ఆయన గొప్ప పారిశ్రామిక వేత్త. స్వామి, తేరు ఆపమన్నట్లుగా బోయీలకు సైగ చేసి, పరశురాముల్ని చూసి కన్నెగరేశాడు. పరశురాములు చేతిలోని పెద్ద పూలమాలను స్వామి మెడలో వేసి నమస్కరించాడు.

'కులాసా?' అంటూ చిరునవ్వుతో పరామర్శించాడు స్వామి.

'తమ చలవవల్ల లాస్ లేదు. కులాసానే!'

'ఏమి నీ కోరిక?'

'మరో నాలుగు లైసెన్సు లిప్పిస్తే.... ముడుపు చెల్లించుకుంటాను....'

'మరచిపోను....జై మంతిరికేశి!' అంటూ ముందుకు కదిలి
ండో మనిషి దగ్గర ఆగాడు స్వామి.

ఆయన పేరు భూపతి. వెయ్యి ఎకరాలు మాత్రమే వున్న ఒక్క
తు.

'స్వామీ! నేను గుర్తున్నానా?' అన్నాడు భూపతి!

అతను వేసిన పూలదండను సర్దుకుంటూ 'మరిచిపోలేదులే!....ఏమి నీ
రిక?' అన్నాడు స్వామి.

'కాలవగట్టున వందెకరాల బంజరుభూమి వుంది కదా! నన్ను నమ్మి
న్న అలగాజనం ఆ భూమి సాగు చేసుకుంటూ, నా మోచేతి నీళ్ళు తాగి
తుకుతున్నారు పాపం! ఆ ముక్క కాస్తా వాళ్ళ పేరున పట్టా ఇప్పించు
్వామి! మనవాళ్ళేలే! ఏదో యింత గంజి తాగుతూ నా దగ్గరే పడుంటారు.
ది మరొకడి పాలబడితే, మావాళ్ళు నాస్తికపు ముండాకొడుకులై పోగల్రు.
గుళ్ళు గోపురాల్లో దీపం కూడా వెలగదు....'

'జ్ఞాపకం వుంచుకుంటాన్లే!....జై మంతిరికేశి:....' అంటూ స్వామి
ముందుకు కదిలి, మూడో మనిషిని చూచి గతుక్కు మన్నాడు. అతని పేరు
ంత్రిగారి మల్లన్న. ఇంతలావు మీసాలు, ఇంత పొడుగు కల్లీ జుబ్బా!
తని పేరు వింటే ఉయ్యాలలో పాప కూడా ఉలికిపడుతుంది.

కెకెకెకే అని కర్కశంగా నవ్వాడు మల్లన్న. 'నన్నెంత కాలం
యిట్టా పడుండమంటావ్ సామీ?....నేనేం ఒకేసారి మంత్రినై పోవాలంటు
ాన్నా? కడుపులో సల్ల కదలకుండా బతకటానికి చిన్న పదవేదన్నా యిట్టా
ారెయ్‌రాదూ?....నే నెక్కడికి బోయినా, నువ్వు బెట్టిన మణిపినని జెప్పు
ంటానుగదా!'

ముక్కు గోక్కుంటున్నట్లుగా నటిస్తూ, ముక్కు మూసుకున్నాడు
స్వామి.

'ముందు నీ పనే!' జై మంతిరికేశి!'

ఎక్కడ పదవులు ఖాళీగా వున్నాయో ఆలోచిస్తూ ముందుకు సాగాడు

స్వామి. ఇంతలో ఆ వూళ్లోకి సినిమాతార ఊర్వశి వచ్చిందన్నారెవర
స్వామి చుట్టూ తొక్కిసలాడుతున్న జనమంతా 'ఎక్కడ? ఎక్కడ?' అన్నా
అప్పటికే ఊర్వశి అల్లంత దూరంలో కారు ఆపి,స్వామి వైపుగా నడిచి వస్తోం
స్వామి సన్నిధిలో ఒక్క భక్తుడూ లేడు. అందరూ ఆమె చుట్టూ మూగా
స్వామి ముఖం చిన్న బోయింది. అయినా తాను నొచ్చుకోనట్లే నటించా

ఊర్వశి స్వామి సన్నిధికి వచ్చి సమ్మోహనకరంగా నిలబడి
వాదం చేసింది. స్వామి తీవిని ఒలకవోస్తూ 'వర్తమానమైనా లేకుండా ఏమి
ఈ రాక? నాతో అవసరమా?' అన్నాడు. ఆమెను తదేకంగా చూస్తూ పి
నవ్వులు నవ్వసాగాడు. అతని స్వరం ఎంతో మార్దవంగా వుందిప్పుడు.

'మీ కోసమే పనిగట్టుకుని వచ్చాను.' అంటూ బెంగగా బుంగమూ
పెట్టింది తార.

'మళ్ళీ ఏం వచ్చిపడింది!'

'ఇంటిమీద సి.ఐ.డి. లు వచ్చిపడ్డారు. ఇరవై లక్షల నల్లడబ్బు పట్టు
పోయారు. మీరు కలగజేసుకుని నా పరువు కాపాడవలెను. నా డబ
యిప్పించవలెను. లేకున్న నే నలిగెదను.'

'వద్దు వద్దు! చెట్టంతవాణ్ణి నేనున్నానుగా? దిగులెందుకు?
మంతిరికేశీ!'

'ధన్యురాలను!' అంది ఊర్వశి. మోయలేక మోసి తెచ్చిన పు
మాలను స్వామికి వేసింది. చెంపకు గంధం రాచింది. చక్కిలిగింతలు పె
నట్లుగా నవ్వాడు స్వామి.

'మరి నాకు సెలవా?'

ఆమెకు సెలవిప్పించటానికి స్వామికి మనసు రాలేదేమో—మౌనం
వుండిపోయాడు. తార కారెక్కి తార్రోడ్డుమీద తుర్రుమంది.

స్వామి ముఖం పూలమాలల్లో పూర్తిగా కప్పుకుపోయింది.

రామదాసు రోడ్డుకు అడ్డంగా సాగిలబడిపోయాడు. బోయీలు అత
తొక్కినంత పనిజేసి ఆగిపోయారు.

'ఎవరదీ?' అన్నాడు స్వామి.

'నేనే తండ్రీ!'

'నేనంటే?....చూస్తున్నావుగా? తలమునగ పూలమాలలు! కళ్ళు
పించవు. చెవులు వినిపించవు. బిగ్గరగా మాట్లాడు?'

రామదాసు గొంతు సవరించుకున్నాడు.

'నీ రామదాసుణ్ణి!'

'ఎవడివో! ఎందరు లేరు రామదాసులు?....ఫలం, పుష్పం, పత్రం
పట్టుకొచ్చావా?'

'మన్నించాలి! కాళీ జేబులు, కాళీ సంచి!'

'ఉత్త చేతుల్తో వచ్చావా? అఘోరించావులే! ఊఁ! అవతల
ఏంది....ఏమి నీ ఏడుపు?' స్వామి కంఠంలోకి కొండంత గాంభీర్యం
ప్రపింది.

'నా పెళ్లాం పిల్లలు ఈ పూట పస్తున్నారు...'

'పస్తుండడం ఎందుకూ? తింటే పోలే?'

'బియ్యం నిండుకున్నాయి....'

'బియ్యం నిండుకుంటే కొనుక్కోవాలమ్మా!'

'డబ్బు లేదు....'

'డబ్బు లేదా!' అంటూ ముక్కున వేలేసుకున్నాడు స్వామి....
న్నా! తాగిన రొమ్ముకే గుద్దటమంటే ఇదే కదా? నీకొచ్చే జీతమంతా
వంకలో గలిపినట్టు?'

'అదే నాకూ అర్థం కావటంలేదు స్వామీ! మూడు వారాలు తింటాం.
రి వారం ఉసూరుమంటాం. జీతానికి తగ్గట్టుగా ధరలు తగ్గటమో, ధరలకు
ట్టుగా జీతాలు పెరగటమో జరిగితే తప్ప....'

'ఆగాగాగాగు! అలా అనుకోవడం తప్పు! అడలేనమ్మ మద్దెలమీద
ం వేసినట్లు నీ కర్మకు ఎవరు కర్తలు? ఆశకు అంతెక్కడ? తృప్తికి

మించిన దర్జా లేదు కదా ? పొదుపుగా బ్రతకాలి. ఆడంబరాలు వదిలేయ్
తలకుమించిన అప్పులు చెయ్యకు. నీ ముఖానికి స్నోలు, పౌడర్లు ఎందుక
టూత్ పేస్టులు, టూత్ బ్రష్‌లు లేకపోతే నీ పళ్లు రాలిపోతాయా ? బీడీ
సిగరెట్లతో కడుపు నిండుతుందా ? సినిమాలు చూస్తే ఆకలి తీరుతుందా
మానం కాపాడుకోవటానికి టెర్లిన్ బట్టలే కావాలా ? రేడియోలు, టెలి
జన్లూ నీకెందుకయ్యా ? మద్యపానం, మాంసాహారం మానుకోరాదా ?..
ఈ దండగ ఖర్చులన్నీ మానేస్తే మహారాజులా బతకొచ్చునే! చేతగాకపో
సరి!....తప్పుకో, తప్పుకో' అంటుకుపోతున్న కొంపల్ని ఆర్పబోతున
వాడిలా తొందరతొందరగా వెళ్ళిపోయాడు స్వామి.

రామదాసుకు పువ్వులమీద నమిలి మింగేద్దామన్నంత కోపం వచ్చిం
అవి స్వామి కళ్లకు గంతలు కట్టాయి. చెవులకు బిరడాలు వేశాయి.

స్వామిమీద జాలివేసిందతనికి.

అప్పటికి అర్ధరాత్రి అయింది. రామదాసు ఆవలించాడు. అతని
నిద్ర వస్తోంది. కనుక ఇంటికి వెళ్ళకతప్పదు. సంచిలో బియ్యం లేకునా
సరే, మనసులో శాంతి లేకున్నా సరే—ఈ విశాల ప్రపంచంలో తన పెళ్లా
పిల్లలు ఎక్కడున్నారో అక్కడికే వెళ్లాలి.

తాను ఏ ఇంట్లో అద్దెకుంటున్నాడో ఆ ఇంటికి వెళ్లాడు రామదాస
సావిత్రి లేచి వచ్చి తలుపు తీసింది. అతను లోపలికి వెళ్లాడు. పిల్లల
ముసలావిడ ప్రశాంతంగా నిద్రపోతున్నారు. ఆ ప్రశాంతత అతనికి భయం
రంగా కనిపించింది. కడుపు తరుక్కుపోగా, జేబులోని సంచీతీసి నేలమీ
విసిరికొట్టాడు. గోడ వారనున్న తన కుంటికాళ్ళ ధర్మగోపుమీద కూర్చు
న్నాడు. ముఖం అరచేతుల్లో వేలాడేశాడు.

'ఇంత రాత్రిదాకా ఎక్కడున్నావు ?' అంది సావిత్రి.

అతడు పెళ్లాం ముఖంలోకి చూశాడు. ఆ చూపుల్లో యేదో చెప్పలే
బాధ! 'స్వామికి మనమీద దయలేదు సావిత్రీ! ధరలు పెరిగిపోతూ

ప్లయి స్వామీ! జీతం చాలటంలేదు అన్నాను. నన్ను కొట్టాలి చెప్పుతో.
మి యేమన్నారో తెలుసా? మింగ మెతుకుంటే చాలదా, మీసాలకు
పెంగనూనెందుకు—అన్నాడు. ఎవర్ని? నన్ను. టూత్ బ్రష్‌లు. టూత్
ులు, స్నోలు. పౌడర్లు. సిగరెట్లు. సినిమాలు. దర్జాలు. దండగ ఖర్చులు
ుకోనంతవరకు మనం హాయిగా బతకలేమట! ఆడంబరం తగదట!
ద్రాంతో తృప్తిపడాలట!.... విన్నావా?'

సావిత్రి ముఖం నల్లబడింది. 'స్వామి అంటే ఎవరు?' అని
గింది.

'అందరూ మోస్తుంటే, తాను అందలంలో కూర్చునేవాడు.'

'ఆ పుణ్యాత్ముడేనా?' అందామె, గోడమీదున్న క్యాలెండరులోని
విష్ణువును ఉద్దేశించి.

'ఆ దీనబాంధవుడే!'

'సేద్యగాడికి కూడానా మగబిడ్డ' అంటూ చిందులు తొక్కాడట
కటికెవడో! బ్రహ్మ ఆలితాడు బందరేవున తెగ!.... ఆయన
్యని కెందుకటా మోపెడు నగలు?'

'తప్పు సావిత్రీ! జగద్రక్షకుడు!'

'వాడా జగద్రక్షకుడు? నువ్వే దేవుడంటే నూకలే బత్తెం పొమ్మనే
జగద్రక్షకుడు?....కుచేలుడి కొంగు విప్పుకుని అటుకులు తిన్నాడు
మా, వాడూ జగద్రక్షకుడు!'

'వాడి లీలలు మనకేమర్థమవుతాయి లేవే! తలుపు వేసేయ్, పడు
దాం.'

'అన్నం తినవూ?'

ఆ అమృతవాక్కుతో రామదాసు దుర్మతలన్నీ మాయమైపోయాయి.
ికి ఏనుగంత బలం వచ్చింది. ఆ బలంతో తన అల్పసంతోషం బయట

పడకుండా అదిమిపడుతూ 'ఆకలి కావటంలేదు....మీరంతా తిన్నారా
అన్నాడు.

'అందరం తిన్నాం, బట్టలు విడిచేసిరా!' అంటూ సావిత్రి వం
గదిలోకి వెళ్ళింది.

రామదాసు మౌనంగా అన్నం తిన్నాడు. బియ్యం ఎక్కడిః
అన్నం తింటూ ఆ మాట అడగటానికి అతనికి సిగ్గువేసింది. ఎంత చె
మగవాడు కదా? అడగలేకపోయాడు. చెయ్యి కడుక్కుని వెళ్ళి, చాపవీ
మేను వాల్చాడు.

సావిత్రి వంటగది సర్ది వచ్చి, పక్కన పడుకుంది. అతను తలగడ
ముఖం దాచుకొని 'బియ్యం లేవన్నావే?' అన్నాడు.

'కనకదుర్గమ్మ దగ్గర పట్టుచీర తాకట్టుపెట్టి పది రూపాయలు పు
కున్నాను.'

సావిత్రికి వున్న ఒకే ఒక పట్టుచీర! పెళ్ళినాటి పట్టుచీర! ప్రి
మైన పట్టుచీర! పెట్టె దాటని పట్టుచీర! దాన్ని కనకదుర్గ ఎన్ని హింః
పెడుతుందో పాపం!'

'ముసలావిడకు వక్కా ఆకూ....'

'....నోట్లో నానుతూ వుంటుంది!'

ఐదు నిమిషాల తరువాత తలగడలోంచి ముఖం తప్పించి, పె
వైపు చూశాడు రామదాసు. ఆమె కళ్లు మూసుకుని వెల్లకిలా పడుకునివు
జారిన పైటను తీసి ఆమె గుండెలమీద సర్దాడతను. వంగి ఆమె పెద
మీద ముద్దు పెట్టుకున్నాడు. సావిత్రి కళ్ళు విచ్చుకోలేదు. ఆమె పెద
మీద చిరునవ్వు మెరిసి, చెంపలమీదికి ప్రాకింది.

ఆ నవ్వు చూచి రామదాసు కళ్ళు చెమర్చాయి....పిచ్చిదానా!
కెందుకులే మరి పట్టుచీర!